## కథ

# సీడీ ప్లేయర్

**"లేదురా! ఆ డబ్బు నీకు సైకిల్ కొనాలనే దాచాను. రోజూ స్కూల్‌కి వెళ్ళడానికి బస్సుల్లో ఎన్నిపాట్లు పడ్తున్నావ్! ఇంకో రెండు నెలల్లో కాలేజీలో చేరుతావ్. టైం వేస్ట్ కాకుండా ఉంటుంది. నా మాట విని సైకిల్ కొనుక్కో" పేపరు మడిచి టీపాయ్ మీద పెట్టి, నాలుగురోజుల పేపర్లు తీసి అలమరలో పెడ్తూ చెప్తున్నారు ఆయన.**

"వచ్చే సంవత్సరం కొనుక్కుంటాను నాన్నా! ఇప్పుడు మాత్రం ఆ డబ్బును సీడీ ప్లేయర్ కొనడానికి ఉపయోగిద్దాం. ప్లీజ్ నాన్నా!" అలమరలో పడి ఉన్న న్యూస్‌పేపర్లను నీట్‌గా సర్దుతూ, అభ్యర్థనగా అంటున్నాడు నా కొడుకు శశి.

"అవును నాన్నా! అన్నయ్యకి సైకిల్ కొనడానికి దాచినది, నాకు పట్టీలు కొనడానికి దాచిన డబ్బు కలిపి సీడీ ప్లేయర్ కొందాం నాన్నా! నేను కూడా పట్టీలు వచ్చే సంవత్సరం కొనుక్కుంటాను" మారాంగా అంటోంది నా కూతురు వర్ష.

"మీ అవసరాలను త్యాగం చేయాల్సినంత ముఖ్యమైంది కాదు ఆ వస్తువు" ఇంకా ఏదో అనబోతున్నారాయన. పిల్లలిద్దరూ తండ్రిని చెరోవైపు పట్టుకుని సోఫాలో కూర్చోబెట్టేసి ఆయన మాటల్ని మధ్యలోనే ఆపేసారు.

"సీడీ ప్లేయర్‌లో మనకు నచ్చిన సినిమాలను, పాటలను మనకు కన్వీనియంట్‌గా ఉన్న టైంలో వేసుకుని అందరం కలిసి చూడొచ్చు, వినొచ్చు. బయట సినిమాకు వెళ్ళే ఎంత మనీ వేస్ట్ అవుతోందో కదా నాన్నా! అదే సీడీ ప్లేయర్‌లో అయితే జస్ట్ పది రూపాయలు" చేతులు తిప్పుతూ ఆరిందా కబుర్లు చెప్పింది వర్ష.

"అంతేకాదు నాన్నా! మంచి కూచిపూడి, భరతనాట్యం ఉన్న సీడీలు తెచ్చుకుంటే చెల్లి డాన్స్ ప్రాక్టీస్ బాగా చెయ్యొచ్చు. అమ్మ, నువ్వు ఎక్సర్‌సైజులున్న సీడీ తెచ్చుకుని ఎక్సర్‌సైజ్ చెయ్యొచ్చు. నేను ఎంసెట్‌కి ప్రిపేర్ అవ్వడానికి కూడా మంచి ఎడ్యుకేషనల్ సీడీలు ఇప్పుడు మార్కెట్‌లో ఉన్నాయి" ఎంతో ఉత్సాహంగా వాళ్ళ నాన్నకు సలహాలిస్తున్నాడు నా కొడుకు.

వేడి వేడి పకోడీలు ప్లేటులో వేసి తీసుకెళ్ళాను వాళ్ళ దగ్గరికి. "అమ్మా! నాన్నకి నువ్వయినా చెప్పమ్మా ప్లీజ్" వాళ్ళ నాన్న దగ్గర్నుండి నా దగ్గరికి వచ్చి గడ్డం పట్టుకుని బ్రతిమాలుతూ, గారంగా అన్నారు.

నాకు నవ్వొచ్చింది. మా వారు రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్నారు. నిజాయితీపరులు, కనుక మాకు ఆయన జీతమే ఆధారం. పెళ్ళయిన కొత్తలోనే మేమిద్దరం పొదుపు గురించి ఒక అభిప్రాయానికి వచ్చాం. ఇంట్లోకి కావాల్సిన వస్తువులు కూడా డబ్బు కూడబెట్టి కొనాలని నిర్ణయించుకున్నాం. సంవత్సరమంతా కూడబెట్టిన డబ్బుతో ప్రతి ఉగాదికి చిన్నదో, పెద్దదో ఒక వస్తువు కొనడం ఆనవాయితీగా మారింది. స్వతహాగా నాకు చాలా మొహమాటం ఎక్కువ. ఎవరినీ కాదనీ, లేదనీ నిక్కచ్చిగా చెప్పలేని మనస్తత్వం నాది.

నా కొడుకు శశికిరణ్ పదవ తరగతి చదువుతున్నాడు. వాళ్ళ నాన్న, నేను కోరుకున్న విధంగానే పెరిగాడు. చదువులోనూ, స్పోర్ట్స్‌లోనూ ఎప్పుడూ ఫస్టే. కానీ పాటలన్నా, జాకీచాన్ సినిమాలన్నా పడిచస్తాడు. అందుకే ఈ సీడీప్లేయర్ కోరిక.

నా కూతురు వర్షిణి ఎనిమిదో తరగతి చదువుతోంది. క్లాసికల్ డాన్సు నేర్చుకుంటోంది. కొంచెం మంకుతనం ఎక్కువ. కార్టూన్ సినిమాలు, డాన్స్‌ప్రధానమైన సినిమాలంటే పిచ్చి.

ఈ ఉగాదికి కలర్ టీవీ కొనబోతున్నాం. దానికి సరిపడ డబ్బు కూడా దాచాం. కలర్ టీవీతోపాటు వి.సి.డి కొనాలని పిల్లలిద్దరి కోరిక. దానికోసం వేరేగా డబ్బులేదు. ఆ విషయం తెలిసే శశి సైకిల్‌ని, వర్ష పట్టీలను త్యాగం చేయాలని నిర్ణయించుకున్నారు.

"ఏమిటి ప్రభా! వీళ్ళు బుర్ర తినేస్తున్నారు. నువ్వేమంటావ్?" అన్న ఆయన ప్రశ్నకు ఆలోచనల్లోంచి బయటపడ్డాను.

"పోన్లెండి. పిల్లల సరదా తీరుద్దాం" అన్నాను నవ్వుతూ.

నా మాటకు సరేనన్నట్లు తల ఊపి, పిల్లలిద్దర్నీ చెవి మెలేసారాయన. వాళ్ళ నాన్నను కౌగిలించుకుని "యాహూ! యాహూ!" అంటూ అరుస్తున్నారు వాళ్ళు.

ఆ సాయంత్రమే ఆయనా, పిల్లలూ, నేను కలిసి వెళ్ళి కలర్ టీవీ, వి.సి.డి. కొని తెచ్చాం. పిల్లల ఆనందానికి అవధులు లేవు.

మర్నాడు స్కూలుకు వెళ్తున్న పిల్లల్ని పిలిచారాయన. జేబులో నుండి డబ్బులు తీసి శశికి ఇచ్చి "పోయిన సంవత్సరం చెల్లి స్కూల్‌లో చేసిన డాన్స్ సి.డి. మీ ప్రిన్సిపాల్‌ని అడిగి సి.డి.షాప్‌లో ఒక సి.డి.కొని, రికార్డ్ చెయ్యించి పట్రా. ముందు సీడీ ప్లేయర్‌లో చెల్లి డాన్స్ చూద్దాం"

ఆ మాటకు వర్ష ఎగిరి గంతేసింది.

"అలాగే నీకు నచ్చిన పిక్చర్ తెచ్చుకో" అన్నారు శశితో. పిల్లలిద్దరూ సంతోషంగా స్కూల్‌కి వెళ్ళిపోయారు.

"రేపు ఆదివారం కదా! తీరిగ్గా టీ.వీ., సీడీ ప్లేయర్ ఓపెనింగ్ సెర్మనీ పెట్టుకుందాం" అని చమత్కారంగా అని ఆయన ఆఫీస్‌కి వెళ్ళిపోయారు.

నేను ఇంటి పనిలో పడ్డాను. ఇంతలో "వదినగారూ! వదినగారూ" అంటూ అరుస్తూ హడావుడిగా ఇంట్లోకి వచ్చింది పక్కింటి జయలక్ష్మి.

"ఏమయ్యిందండీ అలా అరుస్తున్నారు?" ఆవిడ హడావుడి, కంగారు చూసి భయంగా అడిగాను.

"మీరు వి.సి.డి, కలర్ టీవీ కొన్నారుట! నిజమే!" చేతులు తిప్పుతూ, హాలంతా పరికించి చూస్తూ అడిగిందావిడ. అడిగింది అనేకంటే అరిచింది అనడం సబబు. ఎందుకంటే ఆవిడ మాట తీరు అలాగే ఉంటుంది.

"అవునండీ! ఇంతకీ మీకెవరు చెప్పారు" అన్నాను.

"మీ శశి మా అబ్బాయితో చెప్తుంటే విన్నాను. ఏదీ" అంటూ బెడ్‌రూంలోకి నడిచింది హాల్లో కనపడని వస్తువు లకోసం.

"ఇంకా ఒక చోట సెట్ చెయ్యలేదు వదినా! రేపు ఆదివారం కదా! ఆయన ప్లేస్ సెట్ చేస్తానన్నారు. ఇంకా పేకెజీ విప్పలేదు" అంటూ అవి ఉంచిన చోటును చూపించాను.

"ఓహో! అలాగా!" కాస్త నిరుత్సాహంగా తిరిగి హాల్లోకి వచ్చేసి సోఫాలో సెటిలైంది. కొంతసేపు కష్టసుఖాలు మాట్లాడి, వాళ్ళ అన్నయ్య కూతురి పెళ్ళి దగ్గరికి వచ్చి ఆగింది.

"మా అన్నయ్య, వాడి కూతురి పెళ్ళి ఎంత ఘనంగా చేసాడనుకున్నారూ! పోయిన నెల మేం విజయవాడ వెళ్ళాం కదూ! గుర్తుందా?" అంటూ నాకు ఒక క్విజ్ క్వశ్చన్ వేసింది. "ఊ!" అన్నాను తల ఊపుతూ.

"పెళ్ళి వాళ్ళదే కానీ వాడు తీయించిన వీడియోలో మొత్తం నేను, సరసుయే ఉన్నామనుకోండి" సరసు ఆమె కూతురు. ఇంటర్మీడియెట్ చదువుతోంది. "మీరు చూసారంటే ఆశ్చర్యపోతారు. నేను చాలా సన్నంగా కన్పించాను ఆ వీడియోలో" ఉత్సాహంగా కళ్ళు, చేతులు తిప్పుతూ తనదైన శైలిలో బిగ్గరగా చెప్తూనే ఉంది ఆవిడ. సోఫాలో గున్నఏనుగులా ఉన్న ఆమె అవతారాన్ని చూసి ఆమె మాటలకు నవ్వొచ్చింది నాకు. కష్టపడి ఆపుకున్నాను.

మంచి మాటల చాతుర్యం కలది జయలక్ష్మి. వాళ్ళ సి.డి. తెచ్చి మా సీడీ ప్లేయర్‌లో వెయ్యాలన్న ఉద్దేశ్యంతోనే వచ్చి, ఆ మాటా ఈ మాటా మాట్లాడి, చివరికి ఈ టాపిక్‌లోకి డైవర్ట్ చేసింది. "నేను ఒకరోజు ఆ సి.డి. తెస్తాను. మనం చూద్దాం" అంటూ నా సమాధానం కోసం ఎదురు చూడకుండానే అదే హడావుడితో నడిచి వెళ్ళిపోయింది. అసలామె ప్రశ్న వేస్తే కదా నా సమాధానం కోసం



ఎదురు
చూడ్డానికి. ఒక స్టేట్‌మెంట్ ఆర్డర్‌లా పాస్ చేసి వెళ్ళిపోయింది.

వాకిలి వరకూ ఆమె వెనుకే వెళ్ళి, ఆమె తన ఇంట్లోకి వెళ్ళాక గుమ్మానికి ఆనుకుని ఆలోచనలోపడ్డాను. వాళ్ళ అన్నయ్య కూతురి పెళ్ళి సి.డి. చూసి తరించేంత ఉత్సాహం, ఓపిక మాకెక్కడివి. అయినా ఎవరిదో పెళ్ళి కేసెట్టు చూడాలన్న ఇంట్రెస్టు ఎవరికైనా ఎలా ఉంటుంది.

ఆవిడకది అర్థం కాదా? ఆమె ధోరణి అంతే!! పోన్లే ఒక రోజు పిల్లలు స్కూలుకి, ఆయన ఆఫీసుకి వెళ్ళిపోయాక ఆవిడ సరదా తీర్చేస్తేసరి! లేదంటే..ఆమె గయ్యాళితనం గుర్తుకొచ్చింది. లాభం లేదు! ఆవిడ సరదా తీర్చాల్సిందేనని నిర్ణయించుకుని తిరిగి ఇంటిపనిలో పడ్డాను.

మధ్యాహ్నం భోజనం చేసి కాసేపు నిద్రపోదామని మేను వాల్చాను. పది నిముషాలైనా గడవకముందే తలుపు మీద 'టకటక'మని చప్పుడుతో నిద్రాభంగమైంది.

ఇప్పుడెవరాని టైం చూసాను. మధ్యాహ్నం రెండుంపావు అయింది. కొంచెం విసుక్కుంటూనే వెళ్ళి తలుపు తీసాను.

**కె. విజయభాను**

తలుపు తీయగానే విరుచుకుపడ్డ తుపానులా రివ్వున ఇంట్లోకి నన్ను తోసుకుంటూ వచ్చేసారు మా వీధిలోని ఆడవాళ్ళందరూ.

"ఏమిటి ప్రభగారూ! మీరు కలర్ టీవీ, సీడీ ప్లేయరు కొన్నారంట. మాకూ చూపించండి"

"ఎక్కడ పెట్టారు?"

"హాల్లో లేవే!"

"ఒకవేళ బెడ్‌రూంలో అరేంజ్ చేసారేమో!"

"అయినా హాల్లో అయితేనే బావుంటుంది"

ఎవరికి తోచింది వాళ్ళు మాట్లాడేస్తున్నారు హాల్లో నిలబడి, ఇల్లంతా పరిశీలిస్తూ.

ఎదురుచూడని ఈ పరిణామంనుండి తేరుకోవడానికి నాకు ఒక నిముషం పట్టింది.

"కూర్చోండి" అందరికీ సోఫా చూపించాను. కొందరు సోఫాలో, మిగిలిన వాళ్ళు కుర్చీల్లో సెటిలయ్యారు. నాకు కూర్చోవడానికి ఒక కుర్చీ కూడా మిగల్లేదు.

మిట్టమధ్యాహ్నం వేళకాని వేళ, చెప్పాపెట్టకుండా వచ్చినందుకు విసుగు అనిపించినా, వంటింట్లోకి వెళ్ళి స్టూలు తెచ్చుకుని కూర్చున్నాను.

"మాకు పార్టీ ఇవ్వరా ప్రభగారూ" అడిగింది కరుణ.

చిన్నగా నవ్వి వంటింట్లోకి నడిచాను. అక్కడ్నుంచే అన్నాను "టీవీ సీడీ ప్లేయరు ఇంకా ప్యాకింగు విప్పలేదండీ రేపు హాల్లో సెట్ చేద్దామని అనుకున్నాం" అన్నాను.

"ఓహో! ఏ కంపెనీవి కొన్నారు?" అడిగింది కళ్యాణి.

కంపెనీ పేరు చెప్పి వాళ్ళకు టీ, స్నాక్స్ రెడీ చేయడంలో పడ్డాను. వివిధ కంపెనీల టీ.వీ.ల గురించి, వి.సి.డిల గురించీ, వాటి మన్నిక, ధరల గురించీ, సాగిన వారి సంభాషణ చివరికి అటు తిరిగి, ఇటు తిరిగి పెళ్ళి, ఫంక్షన్ల సి.డిల దగ్గరికే వచ్చి ఆగింది.

నా గుండె గతుక్కుమంది. 'కొంపదీసి వీళ్ళందరూ కూడా వీళ్ళ చుట్టుపక్కల సీడీలు తెచ్చి వెయ్యమంటారా?' అనుకుంటుండగానే ఆ ఉపద్రవం ముంచుకొచ్చింది.




"మొన్న మా అబ్బాయి వాళ్ళ స్కూల్ యానివర్సరీకి డాన్స్ వేసాడు. ఆ ప్రోగ్రాం మొత్తంలో మా వాడి డాన్సే బెస్టని అందరూ పొగడ్తమే. మీరెవరూ చూడలేదు కదా! ఆ సి.డి. తెప్పిస్తాను. ప్రభగారి వి.సి.డి.లో వేసి చూద్దాం" గర్వంగా చెప్పింది వాణి.

"మా అమ్మాయి వాళ్ళ స్కూల్ ఫంక్షన్‌కి డ్రామా వేసింది. అబ్బో! ఎంత బాగా చేసిందో! ఆ సి.డి. కూడా తెప్పిస్తాను. మీరు చూసి తీరాలి" అంది వనజ.

మా అన్నయ్య పెళ్ళని ఒకరు, మా వదినగారి సీమంతం అని ఒకరు, మా అమ్మానాన్నల షష్టిపూర్తని ఒకరు, ఇలా అందరూ ఆయా సి.డి.ల గురించి, అవి ఒకసారి తెచ్చి మా విసిడిలో వేయడం గురించీ నా అభిప్రాయం అడగకుండానే తీర్మానించేస్తుంటే నా గుండె గుభేలుమంటూనే ఉంది. నా మెదడుని, స్నాక్స్‌తో పాటు తినేసి, 'టీ'లు లాగించేసి బయటపడ్డారు వాళ్ళు.

'పిల్లలు, ఆయన లేనప్పుడు వీళ్ళ కోరిక తీర్చాలి. లేదంటే ఆయనకు కోపం వస్తుంది. పిల్లలు తమకిష్టమైన సినిమాలు చూడలేరు' అనుకుని ఇంట్లోకి నడిచాను. ఆ రాత్రి ఈ విషయం పిల్లలకిగానీ, ఆయనకు గానీ చెప్పలేదు.

మర్నాడు ఉదయం ఏడు గంటలకే స్నానం, పూజ కానిచ్చేసాం. టిఫిన్ చేసి, టి.వి.ఎక్కడ అరేంజ్ చేయాలో ఆలోచించి అది సెట్ చేసేటప్పటికి ఎనిమిదైంది. విసిడిలో వర్ష డాన్స్ సి.డి. పెడదామని అన్నాడు శశి. "థాంక్స్ అన్నయ్యా" అంటూ సంతోషపడింది వర్ష. ఆ సి.డి. తేవడానికి వాడి రూంలోకి వెళ్ళాడు. ఇంతలో తలుపు చప్పుడైంది. నేను తలుపు తీయడానికి లేవబోతూంటే..

"నువ్వు కూర్చో ప్రభా! నేను చూస్తాను ఎవరో" అంటూ వెళ్ళి తలుపు తీసారాయన.

"బావున్నారా అన్నయ్యగారూ!" అన్న జయలక్ష్మి అరుపు విని తటాలున వెనక్కి తిరిగాను నేను.

"బావున్నానమ్మా! ప్రభా చూడు జయలక్ష్మిగారు" అంటూ ఆయన సోఫా దగ్గరికి వచ్చేసారు. ఆయన వెనుకే లోపలికి వచ్చేసింది జయలక్ష్మి.

"టీ.వీ. చాలా బాగుంది ప్రభగారు" అంటూ సి.డి. తీసి నా చేతిలో పెట్టిందావిడ.

"ఇదేమిటి?" ఆశ్చర్యంగా అడిగిన నన్ను చూసి పెద్దపెట్టున నవ్వింది.

"భలేవారే వదినా. మీరేగా మా మేనకోడలి పెళ్ళి సిడి చూస్తానన్నారు. మీకోసం తీసుకొచ్చాను"

నేనింకా షాక్‌లోనుండి తేరుకోకమునుపే ఆయన దగ్గరికి వెళ్ళి "అన్నయ్యగారూ, వదినగారు తీసుకురమ్మన్నారు. పెట్టండి" అంది. ఆయన నా వంక వింతగా చూసారు. నేను ఏం చెయ్యాలి. ఏం చెప్పాలి. జయలక్ష్మి చాతుర్యానికి జోహార్లు చెప్పడం తప్ప!

నిరాకరించలేని ఇరకాటంలో పడేసింది జయలక్ష్మి.

"త్వరగా పెట్టండి అన్నయ్యగారు. మళ్ళీ నేను వంట చేసుకోవడానికి వెళ్ళాలి"

ఏదో మా కోసం తన టైంని త్యాగం చేసినట్లు, మేం చూసి తరించడానికే ఆ సిడి తెచ్చినట్లు మాట్లాడుతున్న ఆమెను చూస్తే వంటికి కారం రాసుకున్నట్లైంది నాకు.

ఆయన మొహమాటంగా ఆ సిడి తీసి అయిష్టంగానే ఆన్ చేసాడు. అప్పటికే తలుపు దగ్గరున్న నన్ను తోసుకుని వాళ్ళమ్మాయి సరయు, అబ్బాయి గిరి, ఎదురింటి విశాలాక్షి, వాణి, వనజ, కళ్యాణి వచ్చేసారు. వాళ్ళను




చూస్తూనే రిమోట్ నా చేతికిచ్చి ఆయన ప్రక్కగదిలోకి వెళ్ళిపోయారు. సిడి స్టార్ట యింది.

"రండి వదినా! కూర్చోండి. అందులో ఎవరెవరో మీకు వివరంగా చెప్పాలి కదా!" అంటూ నన్ను లాక్కెళ్ళి కూర్చోబెట్టింది జయలక్ష్మి.

నా పిల్లలు ఎక్కడున్నారోనని చూసాను. శశి వాడి రూం డోర్‌కి ఆనుకుని, జరుగుతున్న సీనంతా గుడ్లప్పగించి, ఆశ్చర్యంగా చూస్తున్నాడు. వర్ష హాల్లోనే ఒక మూల నిలబడి నా వంక గుడ్లురిమి చూస్తోంది. పిల్లల సరదాని పాడు చేసినదాన్నయ్యానని నన్ను నేనే తిట్టుకున్నాను. జయలక్ష్మి సిడి అయ్యేసరికి నా చెవులు పనిచెయ్యడం మానేసాయి. నా తల వాచిపోయింది. ఆ పెళ్ళి గురించి, అందులో కన్పించిన చుట్టాల నగల గురించీ, అవి చేయించిన షాపు గురించీ, వాళ్ళ అన్నయ్య జీవిత చరిత్ర ఒకటేమిటి ఆమె రన్నింగ్ కామెంట్రీ. వింటున్న వాళ్ళకు శోష రావలసిందే!

ఈ గయోపాఖ్యానం జరుగుతున్నంత సేపూ విశాలాక్షి, వనజ, వాణి, కళ్యాణి అసహనంగా కదలడం చూసాను.

'పాపం వీళ్ళనీ నాలాగే బలి చేసిందన్నమాట. బలవంతంగా వాళ్ళని లాక్కొచ్చుంటుంది' అనుకున్నాను. కానీ వారి అసహనానికి అసలు కారణం జయలక్ష్మి సిడి అయ్యాక గానీ తెలియలేదు.

టి.వి.ఆఫ్ చేయడానికి లేచిన నా దగ్గరికి వచ్చింది వనజ. "ఈ సిడి పెట్టండి ప్రభా! మా అమ్మాయి డ్రామా సి.డి." అంటూ నేను ఆ పని చేసేట్టు లేనని గ్రహించి తనే పెట్టేసింది. అంతే! నేను వెనక్కు తిరిగి చూసేసరికి వనజ కుటుంబ సభ్యులంతా కన్పించారు. హాల్లో ఒక మూల ఉన్న చాప తెచ్చుకుని వాళ్ళే కూర్చున్నారు.

ఒకసారి పిల్లలకు కనబడి 'సారీ' చెప్పాలని లేచిన నన్ను లాక్కెళ్ళి తన ప్రక్కన కూర్చోబెట్టుకుంది వనజ. మళ్ళీ ఆమె కామెంట్రీ మొదలయ్యింది. ఎన్నో ప్రోగ్రాముల తర్వాత ఉన్న తన కూతురి ప్రోగ్రాం వచ్చేవరకు చూసేకన్నా ఎఫ్.ఎఫ్ చేసి ఆ అమ్మాయి డ్రామా చూద్దామన్న నా మాటకు మొహం మాడ్చుకుని "అందరి కన్నా మా ప్రణవి డ్రామానే బావుందని తెలియాలంటే అందరి ప్రోగ్రాంలూ చూడాలి కదా!" అంది. అలా ఆ సిడి అయ్యాక ప్రణవి డ్రామానే బావుందని అందరం ముక్తకంఠంతో ఒప్పుకుంటేగానీ వదల్లేదామె.

అప్పటికి భోజనాల టైం అయ్యింది. "ప్రభా! మా సిడిలు కూడా ఉన్నాయి. భోజనం చేసి వస్తాం. తలుపు వెయ్యకండి" అన్నారు. వాణి, విశాలాక్షి కళ్యాణి. "కరుణ వాళ్ళింటికి చుట్టాలు వచ్చారు. లేకుంటే తను కూడా వచ్చేది" అంటూ వెళ్ళారు.

అప్పుడు గుర్తుకొచ్చింది నాకు. ఇంట్లో

వంట చెయ్యలేదని. వంట్లో సత్తువలేదు. ఎవరో శక్తినంతా లాగేసినట్లు ఉంది. అలాగే సోఫాలో కూలబడిపోయాను. పది నిముషాలకు ఆయన కుదిపి లేపితేగానీ లేవలేకపోయాను. లేచి చూస్తే డైనింగ్ టేబుల్ మీద భోజనం రెడీగా ఉంది. "నువ్వు ఇక వంట చెయ్యలేవని హోటల్ నుండి తెచ్చాను. వెళ్ళి మొహం కడుక్కునిరా! పిల్లల్ని పిలుచుకొస్తాను" అంటూ వాళ్ళ రూంలోకి వెళ్ళారాయన.

నీరసంగా బాత్‌రూంలోకి వెళ్ళి మొహం కడుక్కొచ్చాను. వచ్చేసరికి ఆయన ఏం చెప్పారో ఏమో! మౌనంగా కూర్చుని భోజనాలు మొదలుపెట్టారు పిల్లలు. ఏదో కాస్త తిన్నామనిపించి లేచేసరికి మళ్ళీ వచ్చేసారు నక్షత్రకుల బంధువులు (విశాలాక్షి, వాణి, కళ్యాణి తమ కుటుంబసభ్యులతో సహా)

పిల్లలు మాట్లాడకుండా తమ రూంలోకి వెళ్ళి తలుపు తలుపులు సాక్షాత్కరించడానికి నీ మొహమాటమే కారణం. ఆ క్రెడిట్ అంతా నీదే! సమాజసేవ చేసే మహత్తర అవకాశం నీకే దక్కిందనుకో!" ఆయన వ్యక్తపరచకపోయినా ఇవే భావాలు ఆయన గుండెల మీద వాలిన నేను వినగలిగాను.

"పిల్లలేమంటున్నారు?" నీరసంగా అడిగాను.

"వెళ్ళి వాళ్ళను కాస్త ఊరడించు" అన్నారు.

పిల్లలగది తలుపు తీసుకుని లోపలికి వెళ్ళాను. శశి టేబుల్ దగ్గర ఏదో వెతుకుతున్నాడు. వర్ష మంచం మీద బోర్లా పడుకుని ఉంది.

"వర్షా!" ఆమె తల మీద చెయ్యి వేసి పిలిచాను. అంతే..ఒంటికాలి మీద లేచింది. "అయ్యిందా నీ సమాజ సేవ? మనిల్లేమైనా సినిమా హాలా? ఈరోజుకోసం ఎంత ఎదురుచూసాం. నా మూడ్ అంతా పాడైపోయింది" ఉక్రోషం, దుఃఖం తన్నుకొస్తుండగా విసవిసా ఆ గదిలోనుండి హాల్‌లోకి వెళ్ళిపోయింది నన్ను విదిలించుకుని.

నిస్సహాయంగా శశివైపు చూసాను. "తలపోటు వస్తోందా అమ్మా? జండు బామ్ కోసం వెతికాను. దొరకలేదు. బయటికి వెళ్ళి తీసుకువస్తాను" అని నా తలమీద చెయ్యి వేసి నుదురువరకు నొక్కడం మొదలుపెట్టాడు.

అప్పుడు వచ్చింది నాకు దుఃఖం. "సారీరా కన్నా! మీ ఎంజాయ్‌మెంట్ పాడు చేసాను. ఏం చెయ్యను? వాళ్ళీ రోజు వస్తారనుకోలేదు. ఒకరి సిడి పెట్టి ఇంకొరిది పెట్టకపోతే మనకి గర్వం అనీ, బోడి విసిడి మనకే ఉందా అనీ సణుగుతారు. వీధిలోకి వెళ్తే సైడ్ డైలాగులేస్తారు. అందుకే కాదనలేకపోయాను" అంటూంటే నా గొంతు జీరబోయింది.

"ఫర్వాలేదు అమ్మా! బాధపడకు. వచ్చే ఆదివారం మన ప్రోగ్రాం ఫిక్స్ చేసుకుందాంలే!" ఎప్పుడు వచ్చిందో.. నా వర్ష నా చేతులు తన చేతుల్లోకి తీసుకుని నెమ్మదిగా వత్తుతూ అనునయంగా అంది.

ఎన్నోసార్లు శ్రీవారు, పిల్లలు చెప్పారు నాకు, కాస్త మొహమాటం తగ్గించుకోమని. కొన్ని సందర్భాల్లో మొహమాటం వల్ల నేను కొంచెం ఇబ్బందిపడ్డ సందర్భాలు ఉన్నాయి. కానీ ఈ అనుభవం వల్ల బుద్ధి వచ్చింది.

వాళ్ళ మాటలతో ఊరడిల్లిన నేను తిరుగులేని నిర్ణయం తీసుకున్నాను. అనవసరపు మొహమాటాన్ని వదులుకోవాలని, ఇంకెప్పుడూ నావల్ల నా భర్త, పిల్లలు ఇబ్బంది పడకూడదని.

"మన ఎంజాయ్‌మెంటుని వచ్చేవారం వరకు వాయిదా వేయాల్సిన అవసరం లేదు. రేపు నేను ఆఫీసుకి, మీరు స్కూల్‌కి లీవ్ పెట్టేయండి. రేపటి రోజును మన రోజుగా చేసుకుందాం" టీవీలో ఎడ్వర్‌టైజ్‌మెంట్‌లా హావభావాలు వ్యక్తం చేస్తూ ఉత్సాహంగా ఉన్నారు శ్రీవారు.

రెట్టించిన ఉత్సాహంతో చప్పట్లు కొడుతూ "యాహూ!" అంటూ అరిచారు పిల్లలు.

అలా విసిడిలో సిడిల అనుభవంతో బుర్ర బొప్పికడితేగానీ నా మొహమాటం వదల్లేదు.

మర్నాడు చేతిలో ఏదో సీడీతో ప్రత్యక్షమైన కరుణతో "ఏమీ అనుకోకు కరుణా! ఈరోజు పిల్లలు ఏవో సిడిలు తెచ్చుకున్నారు. ఆయన కూడా సెలవు పెట్టారు. నీ సిడి మరోసారి చూద్దాం" నిర్మొహమాటంగా, నిస్సంకోచంగా అన్న నా మాటలకు టి.వి.లో క్రికెట్ మ్యాచ్ వంకతో గట్టిగా చప్పట్లు కొట్టారు పిల్లలు, ఆయన.

## ఇంటిల్లిపాదికీ వినోదం

ముంబై హీరోయిన్ల తాకిడి మన తెలుగు సినీసీమని ముంచెత్తుతున్నా తెలుగు హీరోయిన్‌గా తనకంటూ గుర్తింపుని తెచ్చుకుంది లయ. ఇప్పుడామె మళ్ళీ శివాజీ సరసన నటిస్తోంది. 'అదిరిందయ్యా..చంద్రం' చిత్రంలో ఆమె వైరైటీగా కన్పిస్తోంది. ఎస్.పి.ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై రూపొందుతున్న ఈ చిత్రానికి ఎం.ఎం.శ్రీలేఖ సంగీతాన్ని అందిస్తోంది. ఇంటిల్లిపాదికీ మంచి వినోదాన్ని పంచే చిత్రం అవుతుందంటోంది లయ. చూద్దాం!



వేసేసుకున్నారు. ఆయన పేపరు తీసుకుని బెడ్‌రూంలోకి వెళ్ళిపోయారు. వాళ్ళందరూ తినడానికి సర్వ్ చేసిన 'స్వీట్ గోట్'లా నేను మిగిలాను.

అలా వరుసగా వాణి కొడుకు డాన్స్ సిడి, విశాలాక్షి వదినగారి సీమంతం సీడీ, కళ్యాణి తల్లిదండ్రుల షష్టిపూర్తి సిడీ అయ్యేసరికి రాత్రి ఏడున్నరయింది. నా మెదడు అప్పటికే ఛిద్రమైపోయింది. వాళ్ళ కామెంట్రీని కంట్రోల్ చేసేందుకు నా ప్రయత్నం విఫలయత్నమే అయింది. నా అవస్థ చూసి మొదట్లో ముసి ముసి నవ్వులు బెడ్‌రూంలోంచే రువ్విన మా ఆయన కూడా చివరికి జాలిగా చూసారు. అందరూ వెళ్ళిపోయిన తర్వాత నా దగ్గరికి వచ్చారు. దీనమైన వదనంతో విషాదంగా కూలబడిన నా ప్రక్కన కూర్చున్నారు. "మొహమాటం చాలా అవస్థల పాలు చేస్తుందోయ్ ప్రభా! కదూ!" నా చుబుకం పైకెత్తి తనవైపు తిప్పుకుని అడిగారు. ఆయన అవహేళన చేస్తున్నారేమోనన్పించింది. కానీ ఆయన చూపుల్లో జాలి తప్ప ఇంకేమీ లేదు.

"నీ సహనానికి నేను, పిల్లలు అచ్చెరువొందామనుకో! ఇంతమందికి మన విసిడి తమ సిడిలు చూసుకునే భాగ్యాన్ని కలిగించింది. వాళ్ళ కళ్ళల్లో శతకోటి తారకల